# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 299 | వరంగల్ | శుక్రవారం, 04 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02





# విశ్వాసానికి నిదర్శనం వెయ్యి రోజుల పాలన



### కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవ వేడుకలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు పెట్టుకున్న విశ్వాసమే వెయ్యి రోజుల పాలన అని, ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పాలన ముందుకు వెళుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. టీపీసీసీ పిలుపు మేరకు జనగాం జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ జెండాలతో విజయోత్సాహాన్ని చాటిచెప్పారు. అనంతరం స్వీట్లు పంచుకుని ప్రభుత్వ 1000 రోజుల పాలన విజయాలను ప్రజలతో కలిసి వేడుకగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమే ఈ 1000 రోజుల పాలన అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని పారదర్శకమైన, ప్రజా అనుకూలమైన పాలన అందిస్తోందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రైతులకు రైతు భరోసా, పంట రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, విద్యార్థులకు మరియు యువతకు ఉపాధి, విద్యా అవకాశాలు కల్పించడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికే అమలులో ఉన్నాయని వివరించారు. ప్రజలపై ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన అనేక రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలో పెట్టిందని, రైతాంగం, మహిళలు, దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు, యువత అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# రూ.21.86 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మండలానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (CM Relief Fund) ద్వారా మంజూరైన రూ.21,86,400 విలువైన చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో పెద్ద అండగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి వేగంగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, ఎర్రబెల్లి రామారావు, సర్పంచ్ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కమ్మగాని నాగన్న గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



# బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :**

పాలకుర్తి మండలంలోని (జే) తొర్రూరు గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ (School Games Federation) క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఇలాంటి పోటీలను సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు.







# కొడకండ్లలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా కొడకండ్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నామని తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, సీనియర్ నాయకులు పసునూరి మధుసూదన్, దేశగాని నాగరాజు, దూదిమెట్ల యాకేష్ యాదవ్, దూలం మమత, సతీష్, మసురం మనోహర్, ఎన్నం శ్రీనివాస్, నరేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# సిద్ధార్థ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పాఠశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు యాజమాన్యం ఉత్సాహంగా పాల్గొన్నారు . శ్రీ కృష్ణ లీలల ప్రదర్శన ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ ,గోపికల వేషధారణలో అలరించారు. విద్యార్థులు కృష్ణుని భక్తి గీతాలు, నృత్యాలు, కృష్ణ లీలలను కళ్ళకు కట్టినట్టు చూపారు. ఉట్టి ఉత్సవం (దహి హాండి) వేడుకల్లో భాగంగా ఉట్టిగొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జక్కుల రవీందర్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని జీవితం గురించి తెలియజేస్తూ అలాగే విద్యార్థులు చిన్నతనం నుంచే మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ నైతిక విలువలతో కూడిన ఉత్తమ పౌరులుగా ఎదగాలి అని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ, దామోదర్ ,సౌమ్య పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అస్వస్థత గురైన రాపాక సత్తన్న

## హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ బ్లాక్ నాయకుడు శ్రీ రాపాక సత్యనారాయణ (సతన్న) అకస్మాత్తుగా అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.ఉదయం జరిగిన కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా, చురుకుగా పాల్గొన్న సతన్న అనూహ్యంగా అస్వస్థతకు గురికావడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సతన్న గారికి అవసరమైన అన్ని వైద్య సేవలను వెంటనే అందించాలని, చికిత్సలో ఎలాంటి లోపం లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులను ఎమ్మెల్యే ఆదేశించారు. అవసరమైతే మెరుగైన వైద్య సదుపాయాలు కూడా కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా సతన్న కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ధైర్యం చెబుతూ, ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా సతన్న త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రార్థించారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341